క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తలకొండపల్లి: ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తలకొండపల్లి, చుక్కాపూర్, వెల్జాల్, గట్టుఇప్పలపల్లి, పడకల్ గ్రామాల్లో పీఏసీఎస్ సీఈఓ ప్రతాప్‌రెడ్డి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏ–గ్రేడ్ వరికి రూ.2203, బీ–గ్రేడ్ ధాన్యానికి 2,183 మద్దతు ధర ఉంటుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా.. నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను తీసుకోవాలన్నారు. పీఏసీఎస్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి సన్నిధిలో దీపోత్సవం



వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆకాశదీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

మొయినాబాద్‌రూరల్: కనకమామిడి సమీపంలోని వేంకటేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాస ఆకాశదీపోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా సోమవారం రాత్రి నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ప్రతీరోజు సాయంత్రం 6.45 నిమిషాలకు ఆకాశదీపోత్సవం నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మికాంత్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

తల్లీబిడ్డ క్షేమం

కడ్తాల్: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే డెలివరీ అయ్యింది. వివరాలు.. మండల పరిధిలోని మక్తమాదారం గ్రామానికి చెందిన బ్యాగరి వినోద నిండు గర్భిణి. సోమవారం అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. మక్తమాదారం గ్రామానికి చేరుకున్న అంబులెన్స్ గర్భిణిని తలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో.. అంబులెన్స్‌ను రోడ్డు పక్కన నిలిపిన సిబ్బంది అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం వైద్యసేవల నిమిత్తం తల్లీబిడ్డను తలకొండపల్లి ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ కుమార్, పైలట్ శ్రీనివాస్‌కు.. వినోద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ద్విచక్ర వాహనదారుడికి రెండేళ్ల జైలు

ఆమనగల్లు: రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతికి కారణమైన ద్విచక్ర వాహనదారుడికి ఎల్బీనగర్‌లోని సెషన్స్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిందని ఆమనగల్లు ఎస్‌ఐ బల్‌రాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కోనాపూర్ గేటు సమీపంలోని మిషన్ భగీరథ రిజర్వాయర్ ఎదుట 2021 ఏడాదిలో ఒకరోజున కడ్తాల మండలం నెర్లెక్లకోడు తండాకు చెందిన కేతావత్ పిక్కు ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా నడిపాడు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న ఆమనగల్లుకు చెందిన తోట రాములును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాములు అక్కడికక్కడే మృతిచెందాడు. దీనికి సంబంధించి ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ వేశారు. రెండేళ్ల వాదనల అనంతరం న్యాయమూర్తి.. నిందితుడు కేతావత్ పిక్కుకు రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.6,500 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాలికపై లైంగిక దాడి కేసులో..

నిందితుడికి 20 ఏళ్ల జైలు

యాచారం: బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓ వ్యక్తికి ఎల్బీనగర్ జిల్లా కోర్టు మంగళవారం 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. యాచారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నల్లవెల్లి తండాకు చెందిన రమావత్ చందర్(23) 2017లో అదే తండాకు చెందిన ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు సరైన ఆధారాలతో కోర్టుకు నివేదిక అందజేశారు. పూర్తిస్థాయి విచారణ జరిపిన కోర్టు.. చందర్‌కు 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.30వేల జరిమానా విధించింది. బాలిక కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి న్యాయస్థానం సూచించినట్లు సీఐ సైదయ్య తెలిపారు.

నామినేషన్ విత్ డ్రా

బరిలో 31 మంది అభ్యర్థులు

మహేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఇండిపెండెంట్ అభ్యర్థి అరవింద్‌రెడ్డి తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. ప్రస్తుతం 31 మంది అభ్యర్థులు 50 నామినేషన్ సెట్లు దాఖలు చేసి బరిలో ఉన్నారు.



చేవెళ్ల: వెంకన్నగూడలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య



శంకర్‌పల్లి: రామంతపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కాలె జయమ్మ

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య
- తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, మక్తగూడ, ఏట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మగూడ అమ్డాపూర్‌లలో ప్రచారం
- కాంగ్రెస్‌కి ఓటు వేస్తే 20సంవత్సరాలు వెనక్కి



మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో మాట్లాడుతున్న బాలరాజ్

చేవెళ్ల: మరోసారి గెలిపించాలని చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య పేర్కొన్నారు. కౌకుంట్ల, హస్తేపూర్, నౌలాయపల్లి, అంతారం, వెంకన్నగూడ, కుమ్మెర, మల్కాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కారు గుర్తుకు ఓటువేసి మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలో కొనసాగుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకొస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేసే నాయకుడు కావాలా? లేక వివాదాలకు కారణమయ్యే నాయకుడు కావాలా ? మీరే తేల్చుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య ఓటర్లను దృష్టిలో పెట్టుకొని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గాయత్రిగోపాలక్రిష్ణ, వెంకటయ్య, సులోచనఅంజయ్య, లక్ష్మీనర్సింలు, భానుతేజ, శేరి శివారెడ్డిలు ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, గోపాలక్రిష్ణ, పాండు, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపిస్తాయని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, మక్తగూడ, ఏట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అమలు చేయలేని హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నేత సీఎం కేసీఆర్ అని ఆయన చెప్పారు. రైతుల కష్టాలు తెలిసిన పార్టీ బీఆర్‌ఎస్సే కాబట్టి రైతు బంధు, రుణమాఫీ వంటి పథకాలు తీసుకొచ్చిందన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, టీఎల్ఎఫ్ జిల్లా లీగల్ అడ్వైజర్ పీసరి సతీశ్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్‌కి ఓటు వేస్తే 20 సంవత్సరాలు వెనక్కి వెళ్తామని జిల్లా మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు బాలరాజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీహరియాదవ్, రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డిలు పేర్కొన్నారు. అమ్డాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తారనేగ్యారంటీ లేదన్నారు. కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో బాకారం సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి, నర్సింహ్మాచారి, గోపికృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి, నవాబ్‌పేట్ జెడ్పీటీసీ కాలె జయమ్మ, ఎంపీపీ కాలె భవానీ పేర్కొన్నారు. రామంతపురం, మండలంలోని లక్ష్మారెడ్డిగూడ గ్రామాల్లో కాలె యాదయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాలె యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. శంకర్‌పల్లి మున్సిపల్ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, మండల అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ ఖన్నా, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ చాకలి అశోక్, లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితతరులు పాల్గొన్నారు.

మార్పు కోరుకుంటున్నారు

- బీజేపీ అభ్యర్థి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

మొయినాబాద్: చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. శ్రీరాంనగర్, వెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా బీఆర్‌ఎస్ పాలనతో జనం విసిగిపోయారన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. గ్రామాల్లో రోడ్లు కూడా సరిగా వేయించలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లు అధ్వానంగా మారాయన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోనే చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం శ్రీరాంనగర్‌కు చెందిన కొంత మంది మాజీ ఎమ్మెల్యే రత్నం సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, రాజమల్లేశ్, సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్: పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం

ఆశీర్వదించండి అండగా ఉంటా

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

కొందుర్గు: ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే అండగా ఉంటానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం లచ్చంపేట, తుమ్మలపల్లి, వనంపల్లి, తూంపల్లి, పద్మారం, ఎల్కగూడ, లక్ష్మీదేవిపల్లి, వీరన్నపేట, గాలిగూడ, పెద్దఎల్కిచర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తను ఇప్పటికే పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని, తనను ఆదరించి సింహం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, నర్సింహ, మోహన్‌సింగ్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లేడ్ చౌదరిగూడ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

దాడి కేసులో నిందితులు అరెస్టు

- రూ. 2వేలు, సెల్‌ఫోన్‌తోపాటు ఆటో స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ లక్ష్మీనారాయణ



ఆటోను స్వాధీనం చేసుకున్న పోలీసులు

శంకర్‌పల్లి: ఆటో డ్రైవర్‌పై దాడిచేసి ఆటోతో పాటు నగదు సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును మోకిల పోలీసులు ఛేదించారు. పటాన్‌చెరువు మండలం ఇస్నాపూర్‌కు చెందిన షేక్ మోయినుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. 24గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. మంగళవారం మోకిల పోలీస్ స్టేషన్‌లో నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణ వివరాలు వెల్లడించారు. ఇంద్రారెడ్డి నగర్ సర్వీస్ రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అక్కడ వారిని పట్టుకున్నట్టు చెప్పారు. ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన జెల్‌పేట్ శ్రీకాంత్, అలివేలుగా వారిని గుర్తించారు. వారి నుంచి రూ.2వేలు, ఒక సెల్ ఫోన్‌తో పాటు ఆటో స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోకిల సీఐ నరేశ్, డీఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్: బీఆర్‌ఎస్‌లో చేరిన 15వ వార్డు కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్: తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 15వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేతలు మూర్తి, సురేందర్‌లతో పాటుగా సుమారు 60 మంది కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, మానస, పిల్లి శేఖర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడి ఎంపిక..

నందిగామ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎర్రగారి స్వామిని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ జిలెల్ల వెంకట్‌రెడ్డి ఎన్నుకున్నారు. గణేశ్ మాట్లాడుతూ మూడో సారి అంజన్న గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఎంసీ చైర్మన్ రాములు, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న వెంకట్‌రెడ్డి, గణేశ్

అవినీతి పాలన అంతం ఖాయం

- కేసీఆర్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరు
- పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, పీసరి సురేందర్‌రెడ్డి

షాబాద్: అవినీతి పాలనను అంతంచేసి, బీఆర్‌ఎస్‌ను ఎన్నికల్లో బొందపెట్టడం ఖాయమని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్ రాంరెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ సతీమణి జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం నాగర్‌కుంట, మాచన్‌పల్లి, అంతిరెడ్డిగూడ, చర్లగూడ, ఎల్గొండగూడ, ఆస్పల్లిగూడ గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం, రైతుబంధు కింద ఎకరానికి ఏడాదికి రూ.16 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మహిళ అధ్యక్షురాలు అశ్వని, మద్దూరు సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, జయమ్మ వెంకట్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చంద్రయ్య, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

యాచారం: నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. యాచారం సీఐ సైదయ్య తెలిపిన వివరాలు.. నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రానికి చెందిన భవానీప్రసాద్, రాజన్న సిరిసిల్ల జిల్లా వనపల్లికి చెందిన కదాసు ప్రసాద్(30)తో కలిసి బైక్‌పై మంగళవారం హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వెళ్తున్నారు. ఈ క్రమంలో తక్కళ్లపల్లి గేట్–మాల్ మధ్యన బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తీవ్ర గాయాలైన భవానీప్రసాద్‌ను 108లో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాల్య వివాహాలను అరికడదాం

తుర్కయంజాల్: బాల్యవివాహాలను అరికట్టాలని 14వ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా పిలుపునిచ్చారు. రాగన్నగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చిల్డ్రన్స్‌డే వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. బాలల హక్కుల రక్షణ తదితర విషయాల గురించి వివరించారు. అదేవిధంగా రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని ఆమె సూచించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, శంకర్, శ్రీదేవి, రవి తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి

హయత్‌నగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలోని కుత్బుల్లాపూర్, గౌరెల్లి, బాచారం, బండరావిరాల, కవాడిపల్లి, బలిజగూడ గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో తప్ప గత పదేళ్లలో మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేఖ, జెడ్పీటీసీ దేవదాసుగౌడ్, నాయకులు జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి యాదిరెడ్డి, సీఐటీయూ నాయకులు హరిసింగ్ నాయక్ పాల్గొన్నారు.



ప్రచారం రథంపై మల్‌రెడ్డి రంగారెడ్డి

మల్‌రెడ్డికి టీడీపీ మద్దతు..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారం టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం స్థానికంగా మున్సిపల్ అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతునిచ్చి.. ఆయన విజయమే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొనాలని తీర్మానించారు. అనంతరం రంగారెడ్డి సోదరుడు రాంరెడ్డిని కలిసి మద్దతునిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్, నాయకులు కృష్ణ, మహేందర్, కృష్ణవేణి, వీరాచారి, ప్రభాకర్, అంజయ్య, వెంకటేశ్‌గౌడ్, దాసుగౌడ్, శివకృష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు డబుల్ బెడ్రూంలు

- బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

తుక్కుగూడ: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే స్థానికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తుక్కుగూడ, ఇమామ్‌గూడ, తదితర గ్రామాల్లో ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి సబితారెడ్డి స్థానికులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా నగరానికి చెందిన మైనార్టీలకు ఓట్ల కోసం పంపిణీ చేసిందన్నారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వుకు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు రాజు, భావన, శివకుమార్, విలాస్, హేమలత, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పతి కోసం.. సతి ప్రచారం

మహేశ్వరం: నామినేషన్ల గడువు ముగియడంతో మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ విజయం కోసం ఆయన సతీమణి అండాలు మామిడిపల్లిలో గడపగడపకూ తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సాయిలత, అనిత, అస్మాబేగం, అమృత, అనిత, సునిత, సోని, నివేదిత, నరేష్ యాదవ్, గణేశ్‌గౌడ్, రంగనాథ్, పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు

కాషాయ జెండా ఎగురవేస్తాం

- బీజేపీ కల్వకుర్తి అభ్యర్థి ఆచారి

తలకొండపల్లి: కల్వకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తామని కల్వకుర్తి అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి పాండు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్, బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం రథంపై మాట్లాడుతున్న ఆచారి